**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 21.06.2026** **సమయం:13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తున్నారు.
2. దేశవ్యాప్తంగా కాసేపట్లో ప్రారంభం కానున్న నీట్-2026 పరీక్షకు రాష్ట్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.
3. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీతో చర్చించేందుకు సమయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు లేఖ రాశారు.
4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలుజిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పసుపురంగు హెచ్చరిక జారీచేసింది.

.......................................................

**YOGA DAY**

ఈరోజు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్ నుండి 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వహించారు, అక్కడ జరిగిన ఉదయపు యోగా సాధనలో వేలాది మంది ప్రజలు ఆయనతో కలిసి పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక వేదిక వద్ద జరిగిన

కామన్ యోగా ప్రోటోకాల్ సెషన్‌లో పాల్గొన్న మోదీ, వేలాది మంది సాధకులతో కలిసి యోగాసనాలు వేశారు.

.....ఎన్ఎస్డీ

**గవర్నర్**

శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ ఉదయం లోక్ భవన్‌లో ప్రత్యేక యోగా వేడుకల్లో గవర్నర్ పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధుల పర్యవేక్షణలో అందరూ కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. వేగవంతమైన ప్రస్తుత జీవనశైలిలో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను జయించడానికి యోగా ప్రతి ఒక్కరికీ అంతర్గత ప్రశాంతతను, సానుకూల శక్తిని అందిస్తుందని పేర్కొన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు.

.....డెస్క్

**నీట్**

దేశవ్యాప్తంగా కాసేపట్లో ప్రారంభం కానున్న నీట్-2026 పరీక్షకు రాష్ట్రంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లక్షలాది మంది అభ్యర్థులు హాజరవుతున్న ఈ ప్రతిష్టాత్మక పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 4 కేంద్రాలలో 1,128 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. అలాగే, జనగామ జిల్లాలోని 2 కేంద్రాలలో 588 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మహబూబాబాద్, నల్గొండ జిల్లాల్లోని సెంటర్లలో పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

.....పిటిసి- భద్రాద్రి, జనగామ, మహబూబాబాద్, నల్గొండ

**లేఖ**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీల అమలుపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కోరుతూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటేశారని, కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.

....డెస్క్

**బీజేపీ యోగా**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ.. కులమతాల అతీతంగా దేశవ్యాప్తంగా ప్రజలు యోగాలో పాల్గొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.

**<u>బైట్ - లక్ష్మణ్</u>**

కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన నాగరికతా వరమన్నారు. వర్షం పడినా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

....జీఎస్

**బండి సంజయ్ కుమార్**

ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని యోగ భూమిగా గుర్తించాయని.. ఇది కేవలం వ్యాయామం కాదని, శరీరాన్ని, ఆత్మను ఏకం చేసే జీవన విధానం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో ఆయుష్ శాఖ నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో కేంద్రమంత్రి మాట్లాడుతూ...

**బండి సంజయ్ కుమార్.......... బైట్**

**( కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి )**

.....పిటిసి- కరీంనగర్

**దామోదర యోగా**

ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప కానుక యోగా అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వం - ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

....డెస్క్

**వాతావరణం**

రాష్ట్రంలో ఈ రోజు ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రాగల మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రేపు, ఎల్లుండి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

.....పీఎన్

**యోగా సీతక్క**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను ఇచ్చే ఒక గొప్ప జీవన విధానం అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగులో నిర్వహించిన యోగా దినోత్సవం కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.

.....పిటిసి- ములుగు

**యోగా అరుణ**

యోగా కేవలం వ్యాయామం కాదని, మానసిక ప్రశాంతతకు మార్గం అని, ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగాకు కేటాయించాలని మహబూబ్ నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ పిల్లలమర్రి ఇండోర్ స్టేడియంలో యోగా దినోత్సవ వేడుకల్లో అరుణ పాల్గొన్నారు.

**బైట్ – అరుణ**

...పిటిసి- మహబూబ్ నగర్

**శాంతి సరోవర్**

ఈరోజు గచ్చిబౌలిలోని శాంతి సరోవర్ లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా గురువు దేవేందర్ సాహ్వి ఆసనాలను చేయించగా, డైరెక్టర్ కులదీప్ దిదీ, అంజలి సిస్టర్ రాజయోగ ధ్యాన ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి, ఆధ్యాత్మిక విద్యను ఉన్నత విద్యలో భాగం చేయాలని సూచించారు.

**బైట్ – బాలకృష్ణారెడ్డి**

అన్నమయ్య పీఠం అధ్యక్షులు శ్రీ శ్రీ విజయ శంకర స్వామి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనానికి రాజయోగమే సరైన పరిష్కారమన్నారు. లవ్ యోగా వ్యవస్థాపకులు నాగేశ్వరరావు భగవద్గీతలోని యోగ సందేశాన్ని గుర్తుచేశారు.

....పిటిసి- హైదరాబాద్

**మెదక్ యోగా**

మెదక్ లోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమాసింగ్, ఆయుష్ అధికారి మోహన్ రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

**బైట్ - కలెక్టర్ ప్రతిమాసింగ్**

......పిటిసి- మెదక్

**నిర్మల్ యోగా**

నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

.....పిటిసి- నిర్మల్

**జనగామ యోగా**

నిత్యం యోగా సాధనతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు అన్నారు.

...పిటిసి- జనగామ

**జగిత్యాల యోగా**

జగిత్యాల ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. యోగా భారతదేశం అందించిన గొప్ప సంపద అని, ఇది శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రతను పెంచుతుందని కలెక్టర్ అన్నారు.

....పిటిసి- జగిత్యాల

**భద్రాద్రి యోగా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మినీ స్టేడియంలో యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా యువజన, క్రీడల శాఖ, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసనాలు వేశారు.

....పిటిసి- భద్రాద్రి

**హన్మకొండ యోగా**

హనుమకొండ జెఎన్‌ఎస్ గ్రౌండ్స్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కలెక్టర్ చాహత్ బాజ్పేయి పాల్గొని, యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

....పిటిసి- హన్మకొండ

**వరంగల్ యోగా**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. చారిత్రక ఖిల్లా వరంగల్ ప్రాంగణంలో సుమారు 500 మందితో కలిసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద యోగాసనాలు వేశారు.

...పిటిసి- వరంగల్

**యోగా - సిరిసిల్ల**

యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పిలుపునిచ్చారు.

...పిటిసి- సిరిసిల్ల